RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 48 పేజీలు - 08 గురువారం 15 జనవరి 2026

## వ్యక్తులు, కుటుంబాలపై తప్పుడు వార్తలు సరికాదు

**- మహిళా ఐఎఎస్ కేసుపై డిజిపి శివధర్ రెడ్డి స్పందన**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14:** చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. 'సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు. వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననంపై డీజీపీ శివధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలోనే తమ విధానాన్ని వెల్లడించినట్లు గుర్తు చేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో.. సోషల్ మీడియా వినియోగంపై మార్గనిర్దేశర చేస్తూ, చట్ట పరిమితులను దాటి వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశానని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో ఎవరైనా వ్యక్తిత్వ హననం చేయడం, ఇతరుల శీలానికి భంగం కలిగించడం, క్యారెక్టర్ అసాసినేషన్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తమ విధానంగా తెలియజేశానన్నారు.



### భోగి-సంక్రాంతి-కనుమ

## శుభాకాంక్షలు

భోగి - వేడి, సంక్రాంతి - వెలుగు, కనుమ - సంప్రదాయం, మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు... ఈ పండుగ మీ ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటు... పాఠకులకు గమనిక :- సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు మా కార్యాలయానికి సెలవు.. కనుక రేపు అనగా శుక్రవారం పత్రిక వెలుబడవు. తిరిగి పునః ప్రారంభం శనివారం...

- ఉభయ రాష్ట్రాల ప్రజలకు తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు శుభాకాంక్షలు

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

**- స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,14 :** పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. ఆయనే స్వయ ంగా పొంగల్ వండారు. ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, మిగతా2లో...

### మహబూబ్‌నగర్, నల్గొండలు

# వెనకబడిన జిల్లాలు

- ఇప్పడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
- జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం



**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,జనవరి 14:** మహబూబ్ నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని మిగతా2లో...



### 18న ఖమ్మం జిల్లాలో

## సిఎం పర్యటన


**- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు**

**తొలి అక్షరం/ఖమ్మం,జనవరి 14 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, మిగతా2లో...

### మావోయిస్టులకు

## మరో ఎదురుదెబ్బ

**- 29మంది మావోల లొంగుబాటు**



**తొలి అక్షరం/రాయపూర్,4:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల మిగతా2లో...



## మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

■ అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్ ■ విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా..? ■ రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ ■ అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం ■ మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్


**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14:** ఒక మహిళా ఐఏఎస్ అధికా రిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహా రంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు.

మిగతా2లో...

### ఇరాన్‌ను తక్షణమే

# వీడండి

**- భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 14 :** ఇరాన్‌లో కొనసాగు తున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న మిగతా2లో...

### జర్నలిస్టుల

## అరెస్టు దారుణం

- విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు
- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో..?
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14:** తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిగతా2లో...



### అర్థరాత్రి జర్నలిస్టుల

## అరెస్ట్ దారుణం

**రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన**

**అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14:** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా

మిగతా2లో...

### తెలుగు రాష్ట్రాల్లో

## సంక్రాంతి సందడి




ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు

ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిపోయింది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీన పడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

తొలి అక్షరం/విజయవాడ,జనవరి 14:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# ప్రయత్నాలు విఫలం అయినా..ప్రార్ధనలు విఫలం కావు

**ఎక్స్‌లో డికె శివకుమార్ ఆసక్తికర పోస్ట్**

**కన్నడ రాజకీయాల్లో మరోమారు ఆసక్తికర చర్చ**



తొలి అక్షరం/బెంగళూరు,జనవరి 14 : కర్ణాటకలో నాయకత్వ మార్పు జరగనుందంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్ధనలు విఫలం కావు' అంటూ ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని మైసూరులో మంగళవారంనాడు డీకే కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా పోస్ట్ ఆసక్తిని రేపుతోంది. శివకుమార్ పోస్ట్ కీలకమైన రాజకీయ సంకేతంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆకాంక్షను డీకే శివకుమార్ చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని సిద్ధరామయ్య చెబుతూ వస్తున్నారు.తమిళనాడు నుంచి రాహుల్ తిరిగి వస్తూ మైసూరు విమానాశ్రయంలో దిగినప్పుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో ఆయన వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. రాహుల్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి వెళ్తూ మైసూరులో ఆగారు. అయితే ముగ్గురు నేతలు మధ్య ఎలాంటి సంభాషణలు జరిగాయనేది మాత్రం బయటకు రాలేదు. గత నెలలో రాహుల్‌ను కలిసేందుకు శివకుమార్ ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. శివకుమార్ బుధవారంనాడు షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉద్దేశం ఏమిటనేది ఆసక్తికరంగా మారింది. డీకేను కొద్ది కాలం ఆగాల్సిందిగా రాహుల్ గాంధీ చెప్పి ఉండవచ్చని, దీనిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే ఇద్దరినీ ఢిల్లీకి పిలుస్తానని రాహుల్ సూచించి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే రాహుల్‌తో సంభాషణల్లో ఎలాంటి రాజకీయ ప్రస్తావన చోటు చేసుకోలేదని సిద్ధరామయ్య తెలిపారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని, ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని అన్నారు. 2023 మేలో ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పోస్టు విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య గట్టిపోటీ తలెత్తింది. అయితే అధిష్ఠానం డీకేకు నచ్చచెప్పి ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అయితే రొటేషనల్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేందుకు ఒక రాజీ ఫార్ములా అప్పట్లో కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రకారం సిద్ధూ రెండున్నరేళ్ల పాలన అనంతరం డీకే ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ఒప్పందం జరిగినట్టు పార్టీ అధికారికంగా ఇంతవరకు ధ్రువీకరించలేదు.

# మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..

**- ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత**



తొలి అక్షరం/పశ్చిమ బెంగాల్,జనవరి 14 : పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీకి, సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ)కి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు. ఐ ప్యాక్ కార్యాలయానికి వెళ్లి మరీ.. కొన్ని డాక్యుమెంట్లను తనతో తీసుకెళ్లారు. దీంతో మమత చర్యకు వ్యతిరే కంగా ఈడీ.. కోల్ కతా హైకోర్టును ఆశ్రయించింది.మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే, ఈడీ ఆరోపణలను ఖండిస్తూ మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఐ-ప్యాక్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. తమ డాక్యుమెంట్లను ఈడీ అక్రమంగా తీసుకెళ్లిందని, తమ పార్టీకి సంబంధించిన అంతర్గత వివరాల్ని సేకరించాలనుకుందని టీఎంసీ ఆరోపించింది. తమ ప్రైవసీకి భంగం కలిగించాలని ఈడీ ప్రయత్నించిందని కోర్టుకు తెలిపింది. తమ వద్ద సేకరించిన డాటాను భద్రంగా ఉంచేలా ఆదేశించాలని కోరింది. తమ పార్టీ వివరాల్ని, ప్రణాళికల్ని బయటపెట్టాలని చూడటం సరికాదని తెలిపింది. అయితే, ఈ ఆరోపణల్ని ఈడీ కొట్టిపారేసింది.తాము ఎలాంటి డాక్యుమెంట్లు తీసుకెళ్లలేదని కోర్టుకు తెలిపింది. తమ చర్యల వల్ల టీఎంసీకి ఎలాంటి నష్టం లేదని కోర్టుకు తెలిపింది. ఇరువురి వాదనలు విన్న జస్టిస్ సువ్ర ఘోష్.. ప్రాథమిక సాక్ష్యాల ఆధారంగా టీఎంసీ పిటిషన్లను కొట్టివేశారు. సుప్రీం కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.

# మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

(మొదటి పేజీ తరువాయి)

విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# ఎన్టీవీ జర్నలిస్టు అరెస్టు తొందరపాటు చర్య

**- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14 : ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

# మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# ఇరాన్‌ను తక్షణమే వీడండి

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

# జర్నలిస్టుల అరెస్టు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు.అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

# శబరిమలలో మకర జ్యోతిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు



తొలి అక్షరం/శబరిమల,జనవరి 14 :శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శనమిచ్చింది. పోన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. ఈ సందర్భంగా హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈశాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు.జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. మూలమూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు భారీగా తరలివచ్చారు.

# 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ ఛైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

# మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

**● పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు ● బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 14 :ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్ధ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టుర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.



# షాద్‌నగర్ మార్పు కోసం ప్రజా గళం

- బరిలోకి దిగాలని 'నేనావత్ రాజ్ కుమార్ణ కు ప్రజల ఆహ్వానం
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొత్త నాయకత్వం కోసం ఎదురుచూపు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి14:** ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల మధ్య, నియోజకవర్గ ప్రజలు ఒక మార్పును కోరుకుంటున్నారు. సమస్యలను కేవలం గుర్తించడమే కాకుండా, వాటికి శాశ్వత పరిష్కారం చూపే ధైర్యం, చిత్తశుద్ధి ఉన్న నాయకుడు కావాలని ఆశిస్తున్నారు. ఈ క్రమంలో నేనావత్ రాజ్ కుమార్ పేరు ఇప్పుడు షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రముఖంగా వినిపిస్తోంది. మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగకముందే, ప్రజలు ఆయనను తమ ప్రతినిధిగా చూడాలని ప్రజాలు బలంగా కోరుకుంటున్నారు.**ప్రజల మనిషి – ప్రజా సమస్యలే అజెండా:** నేనావత్ రాజ్ కుమార్ కేవలం ఒక నాయకుడిగా మాత్రమే కాకుండా, ప్రజల్లో ఒకడిగా ఉంటూ వారి కష్టనష్టాలను చూసిన వ్యక్తి.మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, రోడ్ల దుస్థితి, నిరుద్యోగిత వంటి అంశాలపై ఆయనకు ఉన్న అవగాహన చూసి, ప్రజలే స్వచ్ఛందంగా ఆయనను రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నారు.**జన హృదయ నేత:** సమస్యల వేటలో ముందు వరుసన మున్సిపాలిటీలో ఎక్కడ ఏ సమస్య తలెత్తినా, తానున్నానంటూ బాధితుల పక్షాన నిలబడటం రాజ్‌కుమార్ ప్రత్యేకత. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల నిర్వహణ నుంచి పేద ప్రజల కనీస అవసరాల వరకు ఆయన స్పందించే తీరు ప్రజలను కట్టిపడేస్తోంది.రాజ్‌కుమార్ రాజకీయాల్లోకి రావాలి.. ఎన్నికల్లో పోటీ చేయాలి అన్నది ఇప్పుడు షాద్‌నగర్ వీధి వీధినా వినిపిస్తున్న నినాదం.సామాన్యుల సమస్యలను కౌన్సిల్ హాల్‌లో వినిపించి, వాటిని పరిష్కరించగల సత్తా ఆయనకే ఉందని స్థానికులు నమ్ముతున్నారు. **మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజల విన్నపం:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజ్‌కుమార్ పోటీ చేస్తే,షాద్‌నగర్ రూపురేఖలు మారుతాయని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.మా సమస్యలు వినేవారు కావాలి,మా గొంతుకై నిలిచే వారు కావాలి అంటూ యువత,మహిళలు కార్మికులు రాజ్‌కుమార్ కి మద్దతు తెలుపుతున్నారు.**అందుబాటులో ఉండే గుణం:** ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వినడం. **క్రియాశీలక పాత్ర:** స్థానిక సమస్యలపై తక్షణమే స్పందించే తత్వం. **అభివృద్ధి కాంక్ష:** షాద్‌నగర్‌ను ఒక ఆదర్శ మున్సిపాలిటీగా మార్చాలనే సంకల్పం. **మార్పు కోసం సిద్ధమవుతున్న షాద్‌నగర్:** రాజకీయాలు అంటే కేవలం పదవులు కాదు, అదొక సేవ అని నమ్మి ముందుకు సాగుతున్న రాజ్‌కుమార్ మున్సిపాలిటీ బరిలోకి దిగితే,అది షాద్‌నగర్ అభివృద్ధికి నాంది అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన అడుగులు వేయాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. షాద్‌నగర్ భవిష్యత్తు కోసం... ప్రజా నాయకుడు రాజ్‌కుమార్ అడుగులు ప్రజాక్షేత్రం వైపు పడాల్సిన సమయం ఆసన్నమైంది అని ఆయన ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 14:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి లు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్, ముద్దం వీరారెడ్డిలు కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని, క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోటగిరి చైతన్య కృష్ణ, రామ్మూర్తి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ వార్డు సభ్యుడు మాచర్ల అరవింద్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మనబోయిన రాజేష్ యాదవ్, నేతాజీ యూత్ సభ్యులు బూరుగు వీరేష్ గౌడ్, నవీన్ గౌడ్, రాంబాబు గౌడ్, అజయ్, లక్ష్మీకాంత్, సిహెచ్. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు

- పత్రికా స్వేచ్ఛపై ప్రభుత్వ దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు ఆధ్వర్యంలో ఆందోళన




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 14:** సమాజానికి మూల స్తంభమైన మీడియా ప్రతినిధులపై రాజకీయ కక్షలు సరికాదని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ అన్నారు.అధికారులు, మంత్రుల వ్యవహారంపై వార్తా కథనం వెలువరించిన ఎన్ టీవీ మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు పత్రికలు, చానళ్లపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ ను ఎయిర్ పోర్ట్ లో అక్రమంగా అరెస్టు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే మీడియా సంస్థలపై దాడులను ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టియు డబ్ల్యూజే జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే (143) జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరాజు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భాస్కర్, ఇమ్మడి రాంబాబు, ఎనగందుల సంతోష్, పంజాల శ్రీకాంత్, మెరుగు రమేష్,అంకం సురేష్, శ్రీకాంత్, విక్రమ్ కుమార్, ఆంజనేయులు, దయాకర్, రామకృష్ణ, రామ్మూర్తి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల మకర జ్యోతి: ఇంటి ముంగిట నుంచే అయ్యప్ప దర్శనం... భక్తికి దూరం అడ్డుకాదు!

**పొన్నం బలమేడుపై వెలిగే పవిత్ర జ్యోతికి లక్షలాది భక్తుల ఎదురుచూపు**

**శబరిమలకు వెళ్లకపోయినా, నియమ నిష్ఠలతో మకర జ్యోతి దర్శనం**

**నెల్లికుదురు మండలంలో అయ్యప్ప మాలధారుల భక్తి పరవశ దృశ్యాలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** కేరళ రాష్ట్రంలోని శబరిమలలో కాసేపట్లో పవిత్రమైన మకర జ్యోతి దర్శనం జరగనుంది. పొన్నంబలమేడుపై వెలిగే మకర జ్యోతిని దర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది అయ్యప్ప భక్తులు శబరిమలలో పోటెత్తారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో అరణ్య ప్రాంతమంతా భక్తి తరంగాలతో మార్మోగుతోంది. శబరిమలకు వెళ్లలేకపోయినా, తెలంగాణ రాష్ట్రంలోని నెల్లికుదురు మండలంలో అయ్యప్ప మాలధారణ పూర్తి చేసుకున్న భక్తులు తమ ఇంటి ముంగిటే కూర్చొని టీవీ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా మకర జ్యోతి దర్శనం చేసుకుంటూ భక్తి పరవశంలో మునిగిపోయారు. “స్వామియే శరణం అయ్యప్ప” అనే నామజపంతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నియమ నిష్ఠలతో మాలధారణ చేసి, శారీరకంగా శబరిమల చేరకపోయినా మనసు మాత్రం అయ్యప్ప సన్నిధిలోనే ఉండాలనే భావమే నిజమైన భక్తి అని ఈ దృశ్యాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇంటి వద్ద నుంచే మకర జ్యోతి దర్శనం చేస్తూ భక్తి అంటే ఇలానే ఉండాలని అయ్యప్ప భక్తులు నిరూపిస్తున్నారు.

# విజేతలకు బహుమతులు

- అందించిన కోళ్ల రామకృష్ణ సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** రామన్నపేట మండలంఉత్తటూర్ గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోళ్ల రామక్రిష్ణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు . బహుమతుల సెలక్షన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల మత్స్యగిరి వార్డు సభ్యులు పటాడి .అనిత మల్లె పోయిన పద్మ పోతుల చంద్రకళ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతరం మొదటి బహుమతి టీ. అనుశ్రీ రెండవ బహుమతి ఏ. శ్రావణిమూడవ బహుమతి కే. శివాని ఎన్నిక చేసి వారికి బహుమతులు అందించినారు

# ఘనంగా సిరిపురం గ్రామంలో గోదాదేవి కల్యాణం





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ రాముల వారి ఆలయంలో ధనుర్మాసం భోగి సందర్భంగా బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారికి గోషిక సంధ్య సత్యనారాయణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. గోదాదేవి అమ్మవారిని వందలాది మంది భక్తులు మేళతాళ మంగళవాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్చారణలతో కల్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ ముడుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన, కట్ట భానుశ్రీ, గాదె యాదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- ఎస్.కె చాంద్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** రామన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఈ సంక్రాంతి పండుగ నుంచి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు రాష్ట్ర వ్యాప్తంగా నిజమైన తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని తెలిపినారు



## రామన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**






**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** భోగి పండుగ సందర్భంగా గ్రామంలో పతంగి (క్రైట్స్) పంపిణి చేసిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ గ్రామ ప్రజలందరికీ బోగి శుభాకాంక్షలు తెలియ చేసిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ సంక్రాంతి పండగ ఆనందత్స వాలతో జరుపుకోవాలని గ్రామపంచాయతీ ఆవరణలోపతంగి (క్రైట్స్) పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి ,ఇందిరామెమోరియల్ చైర్మన్ గర్దాస్ శ్రీనివాస్ ,సింగణబోయిన గణేష్ చిన్నపాక శ్రీనివాస్ ,వార్డ్ మెంబెర్ లు, సీనియర్ నాయకులు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** రాష్ట్ర ప్రజలకు కవులకు కళాకారులకు గాయకులకు తొలి దశ మలిదశ ఉద్యమకారులకు రాజకీయ నాయకులకు అధికారులకు స్నేహితులకు పత్రికా విలేకరులకు సోషల్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులకు తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఒక పత్రికా ప్రకట నాలో మాట్లాడుతూ ఆయన తెలియజేశారు

## క్రీడా పోటీలను ప్రారంభించిన కునూరు సాయికుమార్ గౌడ్, సర్పంచ్ బోగారం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** భోగి సంక్రాంతి సందర్భంగా స్థానిక ( బోగారం) నిదాన పెల్లి చెరువులో క్రికెట్ పోటీలను సర్పంచ్ కునూరు.సాయి కుమార్ గౌడ్ ప్రారంభించినారు అనంతరం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందానికి శారీరక ఆనందానికి కారణం అని తెలిపినారు

## రామన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు**

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** రామన్నపేట మండల ప్రజలకు యాదాద్రి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) పత్రిక ప్రకటనలో తెలిపినారు



## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బండ మధుకర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** మునిపంపుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏలూరి కుమారస్వామి జ్ఞాపకార్థం బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందు ఉండి క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలలో రాణించి గ్రామానికి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించినటువంటి ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో పార్లమెంట్ స్థాయిలలో క్రీడా మహోత్సవాల్ని నిర్వహించడం జరుగుతుంది ఇందులో కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో పోటీలలో భాగ్య స్వాములు అయ్యి నియోజకవర్గ పార్లమెంట్ జాతీయ స్థాయిలో పాలుపంచుకొని ఈ మహోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలని యువతకి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మునిపంపుల మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు కట్ట యాదయ్య సభా అధ్యక్షులు సుదీర్ ప్రభాకర్ చారి రామ్ లక్ష్మయ్య శ్యాంసుందర్ సురుగూ జంగీర్ సద్దల వెంకట్ రామలక్ష్మయా మిర్యాల శ్రీధర్ చింత రమేష్ రావుల నవీన్ ఏలూరు సాయి బంటి భాను రాజశేఖర్ సాయి

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**● బత్తుల. నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మాపురం**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 14:** ముఖ్యమంత్రి సహాయ నిధులు నుండి మంజూరు అయిన (140000/-)ఒక లక్ష్య నలభై వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల క్రిష్ణ గౌడ్, నవీన్ కుమార్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరు అయిన చెక్కులను బాధితులు ఎరుకల సుధాకర్, భీమగాని లింగస్వామి, బెక్కంటి యాదయ్య, తోర్పునూరి అచ్చయ్య లకు ఇచ్చిన గ్రామ వార్డు సభ్యులు నీల అయిలయ్య, రేగులగడ్డ నరేష్ వేముల పాపులులి ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాట్లాడుతూ పేదలకు ఏ ఆపద ప్రభుత్వం తో పని పడ్డ పార్టీలు కులాలు చూడకుండా తప్పకుండా వారికి అండగా ఉంటాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు బత్తుల యాదయ్య దశరథ నీల నరసింహా పిట్టల సత్తయ్య దోశీతరబోయిన వెంకన్న మెండే కొండలు మెండే కృష్ణ బత్తుల మల్లేశ్ నీల యాదయ్య మద్దేగళ్ళ రాములు దాసరి మల్లేశ్ బత్తుల రమేష్ కొమ్ము నరసింహా నాలికే నిరంజన్ యూత్ నాయకులు కలిమెర రాజు టి నరేష్ మద్దెగళ్ళ వెంకన్న బజ్జూరు సురేష్ బత్తుల వెంకన్న ఉప్పలయ కిట్టు దేవేందర్ సాయి మచ్చి ప్రవీణ్ చింటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాపురంలో ధనుర్మాస వైభవం..

**● శ్రీగోదా రంగనాథుల కళ్యాణోత్సవానికి భక్తుల వెల్లువ ● ధనుర్మాస ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. భూక్యా మురళీనాయక్ ● భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కళ్యాణోత్సవం**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** అమీనాపురం -- కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నేడు శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యుడు డా. భూక్యా మురళీనాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయం మొత్తం మంత్రోచ్చారణలు, వేదపండితుల స్వరాలతో ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణోత్సవాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు. అలాగే దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు, కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు, తేరాల సమ్మయ్య, దేవస్థాన అధ్యక్షుడు వోలం మురళి, కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి, సెక్రటరీ బచ్చు పరమేశ్వర్, బాణాల నాగరాజు, శ్రీరాం సంతోష్, పోకల శ్రీనివాస్, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి తదితరులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## 'సరస్వతి జ్యూవెలరీ' నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


**ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డోర్నకల్ ఎమ్మెల్యే**

**వినియోగదారుల నమ్మకమే వ్యాపార విజయ రహస్యం: తాడూరి రమేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** మరిపెడ బంగ్లాలోని ప్రముఖ బంగారు ఆభరణాల సరస్వతి జ్యూవెలరీ' నమ్మకం మరియు నాణ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ మరో ముందడుగు వేసింది. సంస్థకు సంబంధించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఘనంగా ఆవిష్కరించారు. **నమ్మకమే పునాది:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో ముఖ్యంగా పసిడి వ్యాపారంలో నమ్మకం, పారదర్శకత చాలా కీలకమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సరస్వతి జ్యూవెలరీ తన నాణ్యమైన సేవల ద్వారా ప్రజల మనసు గెలుచుకుందని, భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. **కోలాహలంగా ఆవిష్కరణ:** ఈ వేడుకలో స్థానిక రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు సంస్థ యజమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరస్వతి జ్యూవెలరీ యజమాని తాడూరి రమేష్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచిన కస్టమర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యత విషయంలో ఎన్నడూ రాజీ పడబోమని, ప్రజల ఆదరణతో సంస్థను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కన్నుల విందుగా గోదాదేవి కళ్యాణం



**తొలి అక్షరం/ ఏన్కూర్ జనవరి 15:** మండల పరిధిలోని గార్ల ఒడ్డు ప్రముఖ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీవైష్ణవ సంప్రదాయం ప్రకారం వేద మంత్రోచ్చారణల మధ్య గోదాదేవి -- రంగనాథ స్వాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బిటుకూరు వేణుగోపాల ఆచార్యులు వేటుకూరు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కల్యాణ కార్యక్రమంలో పంచాంగం ప్రకారం ముహూర్తం నిశ్చయించి మంగళ వాయిద్యాల నడుమ మాంగల్యధారణ, అక్షింతల తలంబ్రాలు, హారతులు నిర్వహించారు. భక్తులు గోదాదేవిని దర్శించుకుని తమ కుటుంబాల సుఖసంతోషాలు, ఆరోగ్యం, సంపదలు ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదాదేవి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా భోగి వేడుకలు

**● గ్రామాల్లో వెల్లివిరిసిన పండుగ శోభ - ప్రజల్లో ఉల్లాసం**





**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 15:** మండల వ్యాప్తంగా భోగి పండుగను ప్రజలు సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం తెల్లవారుజామునే ఇళ్ల ముందుభాగంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి భోగి మంటలు వెలిగించి, పాత వస్తువులను అందులో వేసి భోగి పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. గ్రామాలన్నీ పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో గ్రామాలు మరింత అందంగా కనిపించాయి. మహిళలు, పిల్లలు భోగి మంటల చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు రంగురంగుల ముగ్గులు వేశారు. మహిళలంతా కలిసి పిండి వంటలు చేసుకున్నారు. భోగి సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు తమ పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ దేవుళ్లకు ప్రార్థనలు చేశారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు భోగి వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామపంచాయతీలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు చేశాయి. భోగి పండుగ ఆనంద,సంప్రదాయాలతో ఘనంగా నిర్వహించారు.



# ఇనుగుర్తి.. రంగవల్లుల పోటీలతో సంక్రాంతి సంబరం!







● అబ్బురపరిచిన మహిళల సృజనాత్మకత.. విజేతలకు బహుమతుల ప్రదానం ● అంబేద్కర్ యూత్ సంప్రదాయ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై కరుణాకర్ ● చదువు, కళారంగాల్లో మహిళలు సత్తా చాటాలని పిలుపు

**తొలి అక్షరం/ఇనుగుర్తి, జనవరి 14:** సంక్రాంతి పండుగంటేనే సంస్కృతికి ప్రతీక. ఆ సంప్రదాయ వైభవాన్ని చాటుతూ ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామంలో నూతన జవజీవాలను నింపాయి. వీధులన్నీ రంగురంగుల రంగవల్లులతో నిండిపోయి, ఒక్కసారిగా కళాఖండాల ప్రదర్శనశాలగా మారిపోయాయి. మహిళలు తమ వేళ్ల చివరన సృజనాత్మకతను పోగుచేసి తీర్చిదిద్దిన ముగ్గులు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. **ప్రతిభకు పట్టం..** మహిళలకు అండగా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై కరుణాకర్, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు పట్టుచీరలను బహుమతులుగా అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ ప్రసంగిస్తూ.. "ముగ్గు వేయడం అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, అది ఓ అద్భుతమైన కళ. ఇలాంటి పోటీలు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయి" అని కొనియాడారు. కేవలం ఇంటికే పరిమితం కాకుండా, నేటితరం మహిళలు చదువు, క్రీడలు, సామాజిక రంగాల్లో రాణించి గ్రామానికి, జిల్లాకు వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుకోవాలనే ఆశయం ఉండి, పేదరికం అడ్డుగా ఉన్న విద్యార్థులకు తమ వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. **అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో కింది వారు విజేతలుగా నిలిచారు:** ప్రథమ బహుమతి: గుజ్జునూరి యమున (అద్భుతమైన కళాత్మకతకు) ద్వితీయ బహుమతి: గుజ్జునూరి యువహిత (వర్ణాల మేళవింపునకు) తృతీయ బహుమతి: దేవులపల్లి పూజిత (సంప్రదాయ ముద్రకు)పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి, వారిలోని ఉత్సాహాన్ని అంబేద్కర్ యూత్ సభ్యులు అభినందించారు .దిశా కమిటీ సభ్యుడు గుజ్జునూరి బాబురావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహంకాళి సలీం, తమ్మడపల్లి యాదగిరి, గుజ్జునూరి శ్రీకాంత్, దేవులపల్లి యాకయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య, బూర ఐలయ్య, ఇస్తారి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, తమ్మడపల్లి అరవింద్, అంబేద్కర్ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# బంజరు పల్లె గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన ముగ్గుల పోటీలు

● బంజరపల్లి సర్పం భూక్య రమేష్, ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ మరియు ఉపసర్పంచ్ ఎర్ర రాజు సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంజరు పల్లె మరియు ధర్మ తండలో దాదాపుగా 125 మంది ముగ్గుల పోటీలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ బంజరు పల్లె ఆడపడుచులందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బంజరపల్లి యువతకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# ప్రజా స్వరానికి ప్రతిధ్వని కావాలి.. సమస్యలకు పరిష్కార మార్గదర్శి మీడియానే...

నెల్లికుదురులో ఘనంగా 'ఎం టి' న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మీడియా - ప్రభుత్వం మధ్య వారధిలా పనిచేయాలి : ఎస్సై చిర్ర రమేష్ బాబు

క్యాలెండర్ రూపకల్పనకు బాలాజీ ఫ్లెక్సీ యజమాని సాయి గౌడ్‌కు ప్రత్యేక సత్కారం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** మీడియా ప్రజా సమస్యలను వెలికి తీసి, ప్రజలకు న్యాయం చేకూరేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కలిగి ఉందని నెల్లికుదురు స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో 'మానుకోట టైమ్స్ (ఎం టి) న్యూస్ ఛానల్ల డిజిటల్ మీడియా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఛానల్ అధినేత బొడ్డు అశోక్, ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జితో కలిసి ఎస్సై చిర్ర రమేష్ బాబు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా పనిచేయాలని ఆకాంక్షించారు. సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని వార్తా కథనాలు అందిస్తున్న మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం రంగు రంగులతో, ఆకర్షణీయమైన డిజైన్‌తో, నూతన వరవడిలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించిన స్థానిక బాలాజీ ఫ్లెక్సీ యజమాని బందారపు సాయి గౌడ్‌ను ఛానల్ యాజమాన్యం తరపున ఎస్సై చిర్ర రమేష్ బాబు శాలువాతో సత్కరించి,



మెమొంటో అందజేశారు. యువత కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ప్రోత్సాహ కరమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, నెల్లికుదురు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి విజయ్ బాబు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు మద్ది వెంకటేశ్వర్లు, సింగారపు నాగేంద్ర ప్రసాద్, జిల్లా కెమెరా పర్సన్ చదల యకాంతం, జర్నలిస్టులు గొల్లపల్లి సురేష్, అలాగే స్థానికులు ఆకుతోట సతీష్, కుర్యావుల కృష్ణయ్య, వరిపల్లి రాజశేఖర్, ఇమ్రాన్ ఖాన్, పుల్లయ్య, గార అనిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పురపాలక బరిలో "జనసేన": జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ దాసరి రావిష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 14:** జిల్లా పరిధిలోని పురపాలక సంఘాల బరిలో జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిలవనున్నారని జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ దాసరి రావిష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పురపాలక సంఘ ఎన్నికల్లో జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పరిధిలోని పురపాలక సంఘాల్లో జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిలువన్నట్లు ఆయన తెలిపారు. అలాగే సంస్థాగతంగా జనసేన పార్టీ బలోపేతం దిశగా జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భావా జాలాన్ని,ఆశయాలను, తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే విధంగా ముఖ్యంగా మహిళలు,యువత పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కొత్తగా వచ్చే వారిని ఆహ్వానించి త్వరలో చేరికల కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గం లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా బరిలో నిలిచే ఆశావాహులు,నియోజకవర్గం లలో ఉన్నటువంటి జనసైనికులు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ జనసేన పార్టీ తరఫున చేస్తున్నటువంటి సామాజిక,ప్రజాసేవ–పోరాట కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రానున్న ఈ పురపాలక ఎన్నికల్లో కొత్తగా బరిలో నిలుస్తున్న తమ జనసేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మెరుగు చక్రపాణి గౌడ్, చింత రమేష్, ఆసిఫ్, ఉదయ్ కుమార్, వేర్పుల అనిల్ కుమార్, తగరం వివేక్, కొండ్రా శ్రీకాంత్, మేకల గోపాల్, సురేష్, నీరజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత సనాతన సంప్రదాయంలో సంక్రాంతికి ఎంతో విశిష్టత

**పెద్ద వంగర జనవరి 14(తొలి అక్షరం):** పుష్యమాసంలో సూర్యుడు... శని రాశి అయిన మకరంలో ప్రవేశించినప్పుడు మాత్రమే పండగ జరుపుకుంటారు. ఈ సారి మకర సంక్రాంతి జనవరి 15 గురువారం నాడు ఏర్పడనుంది. ఈ రోజున స్నానాపాదులు ఆచరించిది పూజారాధన చేసి దానధర్మాలు చేసినట్లయితే ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. సూర్యుడు మకరంలో ప్రవేశించినప్పుడు సూర్యుడు, బుధుడు, గురుడు, చంద్రుడు, శనితో పాటు ఐదు గ్రహాల కలయిక ఉంటుంది. ఈ పండుగను మరింత పవిత్రంగా మారుస్తున్న ఈ సంక్రాంతిపై అనేక యాదృచ్ఛిక సంఘటనలు జరుగుతున్నాయి. మళసంక్రాంతి రోజు సూర్యుడు ధనస్సు నుంచి మకరంలోకి ప్రవేశించనున్నాడు. ఈ రోజు సూర్యుడు తన కుమారుడైన శనిని కలవాడికి ఆయన ఇంటికే వస్తున్నాడని నమ్ముతారు. ఈ ప్రత్యేకమైన రోజును సంక్రాంతి అని పిలుస్తారు. ఈ ఏడాది మకర రాశిలో శని కదులుతున్న కారణంగా శు భకరంగా ఉంటుంది. అంతేకాకుండా మకర సంక్రాంతికి మరింత ప్రాముఖ్యత లభిస్తుంది. ఈ రోజున ఉత్తరాయణంలో మార్పు చెందుతాడు. శాస్త్రాల ప్రకారం ఉత్తరాయణ దేవతలు వగలు అని, దక్షిణాది దేవతలు రాత్రి అవుతుంది. సూర్యుడు ఉత్తరాయణంలో ప్రారంభమైనప్పుడు వేసవి కాలం ఆరంభమవుతుంది. ఈ రోజున దానం చేస్తే పునరుత్పాదక ధర్మం సాధించడానికి దారితీస్తుంది. అంతేకాకుండా అనేక జన్మలకు దారితీస్తుంది. **ఇతిహాసాల్లో మకర సంక్రాంతి..** మకర సంక్రాంతి గురించి చాలా కథలు ఉన్నాయి. మొదటి కథ ప్రకారం శ్రీమద్భాగవత, దేవిపురాణంలో ప్రస్తావన ఉంది, శని తన తండ్రి అయిన సూర్యుడి పై పగ పెంచుకుంటాడు.. ఎందుకంటే తన తల్లి అయిన ఛాయ దేవి సూర్యుడికి రెండో భార్య మొదటి భార్య యమరాజుతో శని విపక్ష చూపిస్తాను. ఈ కారణంగా సూర్యభగవానుడు ఛాయదేవిని, శనిని దూరంగా ఉంచుతాడు. ఫలితంగా శని సూర్యుడిని కుష్టు వ్యాధి కలిగేలా శపిస్తాడు. సూర్యుడు కుష్టు వ్యాధిని చూసి యమరాజు చాలా భాదపడతాడు. ఈ వ్యాధి నుంచితండ్రిని బయటపడేసేందుకు గాను కఠిన తపస్సు ఆచరిస్తాడు. ఇదిలా ఉండగా.. శనిపై ఆక్రోశంతో సూర్యుడు అతడి అధీనంలో ఉన్న కుంభరాశిని జ్వలిస్తాడు. దీంతో శని దేవుడు, ఆయన తల్లి ఛాయ దేవి బాధపడతారు. తన సవతి సోదరుడైన శనిని దుఃఖంలో ఉండటం చూసిన యమరాజు కరుణించాలని సూర్యదేవుడుకు శనిని విన్నవిస్తాడు. యమరాజు సూర్యుడిని ఒప్పించి కుంభంలోని తన ఇంటికి చేరుకున్నాడు. అక్కడ అంతా అగ్ని ఆహుతై ఉంటుంది. ఆ సమయంలో అక్కడ నల్లనువ్వులు తప్ప మరేమి లేవు. ఈ కారణంగా శనిదేవుడు సూర్యుడిని నల్లనువ్వులతో పూజస్తాడు. శని ఆరాధనతో సంతోషించిన భానుడు అతడి అనుగ్రహించి రెండో నివాసంగా మకర రాశిని బహమతిగా అందజేస్తాడు. అదే మకర రాశి, సంపద, డబ్బుతో విరాజిల్లుతుండేలా ఈ ఇంటిని నింపుతాడు. సల్ల నువ్వుల కారణంగా శని తన కీర్తిని పొందిన కారణంగా అవి అంటే ఆయనకు అమితమైన ఇష్టం. ఈ కారణంగా సూర్యుడు, శని ఆరాధన మకర సంక్రాంతి ప్రారంభమవుతుంది. మకర సంక్రాంతికి సంబంధించిన రెండో కథ గంగా ఆగమనం. మకర సంక్రాంతి రోజునే భగీరథుడు. ఆకాశ గంగను భూమిపై స్వాగతిస్తాడు. గంగ మునిఆశ్రమాన్ని అనుసరించి సముద్రంలోకి ప్రవహిస్తుంది. ఈ రోజు గంగానది భూమిపైకి వచ్చిందని నమ్ముతారు. కాబట్టి ఈ రోజు గంగానదిలో స్నానం చేస్తే పుణ్య ఫలాలను పొందుతారని విశ్వసిస్తారు. తన పూర్వీకులకు తర్పణం సమర్పించేందుకు గాను గంగను భూమిపై ఆహ్వానిస్తాడు భగీరథ మహర్షి ఈప్రతిపాదనను గంగాదేవి అంగీకరించి మకర సంక్రాంతి రోజున పృథ్వీపైకి వస్తుంది. గంగా సాగర్లో ఈ రోజున ప్రత్యేక ఉత్సవం జరుపుతారు. మకర సంక్రాంతికి మరో పురాణగాధ కూడా ఉంది. భీష్మ పితామహుడు మహాభారత కాలంలో తన శరీరాన్ని అర్పించాడు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే వరకు వేచి ఉంది. భీష్ముడు తన ప్రాణాన్ని త్యాగం చేస్తాడు. సూర్యుడు ఉత్తరాయణం సమయంలో శరీరాన్ని త్యజించే వారి ఆత్మలు నేరుగా స్వర్గానికి వెళ్తాయి. దీని ద్వారా వారి ఆత్మ జనన-మరణాల నుంచి విముక్తి పొందుతుంది. శీమహావిష్ణువు రాక్షసులను అంత చేయడం ద్వారా. యుద్ధాన్ని ముగించినట్లు మకర సంక్రాంతిపై ఓ పురాణం ఉంది. మందార పర్వతం కింద ఉన్న అనురలందరినీ భగవంతుడు అణచివేసి ఈ రోజున దుర్మార్గం, ప్రతికూలతలకు ముగింపు పలుకుతాడు. మకర సంక్రాంతిని తమిళనాడులో పొంగల్ గా, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో సంక్రాంతి అని పిలుస్తారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది చాలా పెద్ద పండుగ. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు గుండెపుడి చైతన్య శర్మ



# సరిహద్దుల్లో సాహసం.. దేశంలో స్వేచ్ఛ

**● భారత సైన్య దినోత్సవం సందర్భంగా వీరులకు వందనం ● దేశమే కుటుంబం విధియే ప్రాణం - అహర్నిశలు భారత సైనిక సేవలు ● త్యాగాల పునాదిపై నిలిచిన భారత స్వాతంత్ర్య రక్షణ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** భారత దేశ రక్షణకు అంకితమైన భారత సైన్యాన్ని స్మరించుకునే ఆర్మీ డేను ప్రతి సంవత్సరం జనవరి 15న దేశవ్యాప్తంగా గౌరవంగా నిర్వహిస్తారు. దేశ భద్రతే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న వీర జవాన్ల త్యాగాలకు కృతజ్ఞతలు తెలపడం ఈ దినోత్సవం యొక్క అసలైన ఉద్దేశ్యం.1949 జనవరి 15న జనరల్ కె.ఎం. కరియప్ప భారత సైన్యానికి తొలి భారతీయ సేనాధిపతిగా బాధ్యతలు స్వీకరించడం భారత సైనిక చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం. స్వాతంత్ర్యం అనంతరం భారతీయులే సైన్యాన్ని నడిపించడం దేశానికి అపార గర్వాన్ని తీసుకొచ్చింది.భారత సైన్యం దేశ సరిహద్దులను కాపాడటంతోపాటు, అంతర్గత భద్రతను పరిరక్షిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది. మంచుతో కప్పబడిన పర్వతాలు, మండే ఎడారులు, సాంద్ర అరణ్యాలు, సముద్ర తీరాలు---ఎక్కడ ఉన్నా సైనికులు ఒక్కటే లక్ష్యంతో విధులు నిర్వహిస్తున్నారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు వారి కర్తవ్యానికి ఎప్పటికీ అడ్డుకాలేవు.సైనిక జీవితం సౌకర్యాలకోసం కాదౌ అది త్యాగాల కోసం. కుటుంబ సభ్యులకు దూరంగా, ప్రాణహానికే అవకాశం ఉన్న ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ దేశ రక్షణను తమ జీవిత ధ్యేయంగా మార్చుకుంటారు. దేశ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్న వేళ, సరిహద్దుల్లో జవాన్లు అప్రమత్తంగా నిలబడటం వారి విధి.పండుగలు, వేడుకలు, కుటుంబ ఆనందాలన్నింటినీ వదులుకుని దేశ సేవకే తమ సమయాన్ని అంకితం చేయడం సైనికుల నిస్వార్థతకు నిదర్శనం. వారి త్యాగాలే దేశానికి భద్రతా కవచంగా నిలుస్తున్నాయి.1965, 1971 యుద్ధాలు, కార్గిల్ సంగ్రామంలో భారత సైన్యం చూపిన అసమాన ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ముఖ్యంగా కార్గిల్ యుద్ధంలో అత్యంత కఠిన పరిస్థితుల్లో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశ గౌరవాన్ని మరింత ఎత్తుకు చేర్చారు.యుద్ధ రంగాలకే పరిమితం కాకుండా, వరదలు, భూకంపాలు, తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు ముందుండేది కూడా భారత సైన్యమే. ప్రమాదకర పరిస్థితుల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం వారి సేవా మనసుకు నిదర్శనం.భారత సైన్యం అంటే కేవలం ఆయుధ బలం కాదు---అది దేశానికి రక్షణ కవచం, ప్రజలకు నమ్మకం."సైనికుల త్యాగాలే భారత భద్రతకు పునాది" అనే మాటను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలి.



- వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్ తాదూరి సంపత్ సీతారాంపురం , నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లా.

# విగ్నేశ్వర యూత్ ముగ్గుల పోటీ... తూటి అన్నదమ్ముల బహుకరణ

**● బహుమతులు పొందినవారికే కాదౌ ప్రతి ఒక్కరికి ప్రోత్సాహం**

**● గ్రామాభివృద్ధికి అంకితమైన తూటి మహేష్, తూటి ముకేశ్ దాతృత్వం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 14:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్త పెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిన్న విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినవారితో పాటు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో తూటి మహేష్, తూటి ముకేశ్ అన్నదమ్ములు ముందుకు వచ్చారు.తమ సొంత ఖర్చులతో మొత్తం 14 టిఫిన్ బాక్స్‌లను బహుమతులుగా అందించి, గ్రామ మహిళల మనసులను గెలుచుకున్నారు. గెలుపోటములకతీతంగా ప్రతి ఒక్కరి కృషిని గౌరవించాలన్న వారి ఆలోచన గ్రామస్థుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.ఈ సందర్భంగా మహేష్, ముకేశ్ మాట్లాడుతూ, "ముగ్గుల పోటీ కార్యక్రమం కేవలం బహుమతుల కోసం కాకుండా, ప్రతి ఒక్కరి సృజనాత్మకతను ప్రోత్సహించడం, మహిళలలో సృజనాత్మక శక్తిని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యం. గ్రామంలోని ప్రతి మనిషి భాగస్వామ్యం సాధించాలి," అని అన్నారు.గతంలో కూడా వారు గ్రామ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి, స్కాలర్‌షిప్ పోటీ పరీక్షలకు సహకరించారు. విద్యా, సామాజిక సేవల పట్ల వారి నిబద్ధత గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోంది.గ్రామ ప్రజల పక్షాన వారి దాతృత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాగే గ్రామం పట్ల ప్రేమ, అనురాగాలతో ముందుకు సాగాలని, వారికి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీల బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఉషా దయాకర్ రావు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 14:** ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 5వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు విచ్చేసి, విజేతలకు బహుమతులను అందజేశారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు వరుసగా మొదటి బహుమతి రూ. 3100/-, రెండో బహుమతి రూ. 2100/-, మూడో బహుమతి రూ. 1100/- చొప్పున అందజేశారు. అలాగే మరొకరికి రూ. 1100/- కన్సోలేషన్ బహుమతిని అందజేశారు. ఈ బహుమతులకు దాతగా ధరావత్ సునీత జైసింగ్ నాయక్ వ్యవహరించారు.యువత క్షేమాన్ని కోరుతూ, బైక్ ఉన్న యువ నాయకులందరికీ ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ.ప్రయాణాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె సూచించారు.ఈ పోటీలను విజయవంతం చేసిన మహిళా సోదరీమణులందరికీ, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు యువతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ హాల్టింగ్ ఇప్పివాలని కోరిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు

**● టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రం నుండి నర్సంపేట కీ విచ్చేసిన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ని నెక్కొండ లో శాతవాహన ఎక్స్ప్రెస్ అప్ డౌన్ హాల్టింగ్ ఇప్పివ్వాలని కోరిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు దీనికి ఎంపీ అతి త్వరలో ఇప్పిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండలఅధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సమ్య వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్ కొనిజెటి బిక్షపతి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఐదు రోజులపాటు గిరాయి గుట్ట జాతర బ్రహ్మోత్సవాలు




**గిరాయి గుట్టలో వెలసిన ప్రతాపగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి**

**14.1.2026 బుధవారం నుండి 18.1.2026 ఆదివారం వరకు**

**వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం**

**కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగు బంగారం ఈ ఆలయం**

**ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో వేల సంఖ్యలో భక్తుల తాకిడి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 14:** స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్యమిమాస బహుళ ఏకాదశి బుధవారం 14.1.2026 నుండి 18.1.2026 ఆదివారం వరకు గిరాయి గుట్ట జాతరగా పిలవబడే ప్రతాపగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు కన్నుల పండుగగా జరగనున్నాయి. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలం కంసాన్ పల్లి- గిరాయి గుట్ట తాండ ఉమ్మడి గ్రామాలలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగే ఈ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రతి సంవత్సరం ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నియోజక వర్గం నుండే కాకుండా చుట్టు పక్కల నియోజకవర్గం లోని గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. వందల ఏళ్ల చరిత్ర గలిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఇక్కడి భక్తుల నమ్మకం ప్రతి సంవత్సరం స్వామివారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ప్రధాన అర్చకులు యాదగిరాచారి తెలియజేశారు. ముఖ్యంగా 14.1. 2026 బుధవారం నాడు కంసాన్పల్లి గ్రామం నుండి విగ్రహాలను సేవాగుట్టకు తీసుకొనిపోయి గురువారం నాడు సంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం ఉదయం ఎనిమిది గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం జరపబడతాయి అలాగే ఉడిత్యాల శివాంజనేయ భజన మండలి వారిచే ఉదయం 11 గంటలకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని కంసాన్పల్లి గిరాయి గుట్ట తండా సూరారం గ్రామస్తులచే మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద వితరణ జరుపబడుతుందని తర్వాత రోజు శుక్రవారం కనుమ పండుగ రోజు ఎడ్లబండ్ల తిరుగుట మరియు అదే రోజు స్వామి వారి దర్శనాలు ఉంటాయని శనివారం రోజు నిండు జాతర స్వామి వారి సేవలు స్వామి వారి దర్శనాలతో పాటు జాతరలో చివరి రోజైన అంతిమ ఘట్టం ఆదివారం నాడు చక్రతీర్థం స్వామి వారి విగ్రహాలు గ్రామాల్లోకి తీసుకుని పోవడం జరుగుతుందని దీంతో జాతర పరిసమాప్తి అవుతుందని అన్నారు.

# కళకళలాడిన కల్వెలపాలెం.. ఘనంగా ముగ్గుల పోటీలు

**● బహుమతులు అందజేసిన సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు**





**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి 14:** మాడుగులపల్లి మండలం కల్వేలపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా గొబ్బెమ్మలు, హరిదాసులు, రథం ముగ్గులు మరియు సామాజిక అంశాలపై వేసిన ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి అని ప్రశంసించారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, మరియు పోటీలో పాల్గొనిన మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డ్ నెంబర్ సీతక్క , గ్రామ పెద్దలు చింతకాయల సోమయ్య, తిరుగుడు సోమయ్య చింతకాయల సతీష్, చింతకాయల సురేష్, చిట్యాల సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో నూతన సంవత్సరం ప్రైమ్ 9 క్యాలెండర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 14:** షాద్‌నగర్ నియోజకవర్గంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రైమ్ 9 న్యూస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ౹నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు నిజమైన సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ఆ దిశగా ప్రైమ్ 9 న్యూస్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైమ్ 9 న్యూస్ ప్రతినిది ఆంజనేయులు గౌడ్, మరియు బి ఆర్ కె న్యూస్ ప్రతినిధి పాలకొండ మశ్చందర్ గౌడ్, వి6 రిపోర్టర్ నూలి రాజేష్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో షాద్ నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.

## బాధ్యత సారంగి కుటుంబాన్ని పరామర్శించి,దశదినకర్మకు హాజరై ఆర్థిక సాయం అందజేసిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పందిరిపల్లి గ్రామానికి చెందిన బోడ సారంగి వైఫ్ ఆఫ్ మోతిలాల్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆర్థిక సాయం అందజేసిన బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్.నెక్కొండ మండలం, బంజరు పల్లె ధర్మ తండా వాస్తవరాలైన గూడ సారంగి వైఫ్ అఫ్ మోతిలాల్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసే వారికి ఆర్థిక సాయంగా 5,000 రూపాయలు అందించే మరియు 25 కేజీల బియ్యంను అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వెంకటేశ్వర్లు తీర్నాల్ వార్డు సభ్యులు స్వాతి స్వాతి అనిల్ మరియు మౌనిక రాజకుమార్ , స్వామి, నరేష్, విక్రమ్ , బాబు , క్రాంతి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ని కలిసిన నెక్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు నర్సంపేట లో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ని నర్సంపేట అభివృద్ధి ప్రదాత టైగర్ దొంతి మాధవరెడ్డి నిమర్యాద పూర్వకంగా కలిసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.



# తండా యువత అన్ని రంగాల్లో రాణించాలి..

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- చింతకుంటతండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పూర్తి..
- విజేతలుగా హైదరాబాద్ జట్టు, రన్నర్‌గా చెన్నై జట్టు..



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 14:** జిల్లేడు చౌదరిగూడెం గిరిజన తండాల్లోని యువత శారీరకంగా దృఢంగా ఉంటారని మీరు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం చింతకుంట తండాలో ముగిసిన చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ముగింపు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విన్నర్గా నిలిచిన హైదరాబాద్ టీంకు మొదటి బహుమతి చెన్నై టీంకు రెండవ బహుమతి అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు క్రీడల్లో రన్నించే వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హఫీజ్, సర్పంచ్ దేవి రామ్ చరణ్, గ్రీన్ చాలెంజ్ మండల కోఆర్డినేటర్ వినోద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఈట గణేష్, వెంకటేశ్వర్ రెడ్డి, మాన్య నాయక్, చింతకుంట తండా మాజీ సర్పంచ్ హరినాయక్ తండా యువ నాయకుడు ఆకాష్ నాయక్, చందు నాయక్ ,నర్సింలు, మోనాచారి, నరేష్, గోవింద్, చందర్, కృష్ణ, రాహుల్ , తండా యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు లోగిళ్లలో సంక్రాంతి శోభ

## - ఉభయ రాష్ట్రాల ప్రజలకు తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు శుభాకాంక్షలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి14:** సంక్రాంతి కేవలం పంటల పండుగ మాత్రమే కాదు అది మనసులను కలిపే అనుబంధాల వేడుక అని తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు పేర్కొన్నారు.మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**అహంకారం వీడి.. మధురంగా సాగుదాం:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మనం పంచుకునే నువ్వులు, బెల్లం మన వ్యక్తిత్వానికి నిదర్శనం. మనలోని అహంకారం నువ్వు గింజంత చిన్నదిగా మారి, మన మాటలు బెల్లమంత తీపిగా మారాలి. అప్పుడే సమాజంలో ఆత్మీయత పెరుగుతుంది అని అన్నారు. సంక్రాంతి ఇచ్చే ప్రధాన సందేశం పంచుకోవడం అని, కష్టార్జితాన్ని అందరితో పంచుకున్నప్పుడే నిజమైన పండుగ అవుతుందని ఆయన గుర్తుచేశారు.

**వ్యవస్థల సమన్వయమే అభివృద్ధికి బాట:**

రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి ఒక్కరిని స్మరిస్తూ పస్తం సైదులు తన అభినందనలు తెలిపారు.

**ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు:**

ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్న పాలకులు, అధికారులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత మెరుగైన పాలన అందించాలని కోరారు.

**ప్రైవేట్ రంగం:**

ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న పారిశ్రామికవేత్తలు, ఉద్యోగుల కృషిని అభినందిస్తూ.. వారందరికీ ఈ పండుగ విజయాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. రైతన్నలకు వందనం: దేశానికి వెన్నెముకైన రైతన్నల కళ్లలో ఆనందం చూడటమే సంక్రాంతి అసలైన లక్ష్యమని పేర్కొన్నారు.

**పాతని వీడి.. కొత్త వెలుగుల వైపు:**

భోగి మంటలు మనలోని ప్రతికూల ఆలోచనలను కాల్చివేయాలి.సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాలంలోకి ప్రవేశించినట్లుగా, మన జీవితాలు కూడా చీకటి నుండి వెలుగు వైపు సాగాలి అని ఆయన పిలుపునిచ్చారు. ముంగిట ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలతో తెలుగు లోగిళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కళకళలాడాలని 'తొలి అక్షరం' పత్రిక తరపున పస్తం సైదులు మనసారా కోరుకున్నారు.



# డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు



**తొలి అక్షరం/సత్తుపల్లి, జనవరి 14 :** డ్రోన్ కెమెరాలను ఎగురవేసి కోడిపందాలు వేసే ప్రాంతాలను జనసమూహాలను పందేల రాయుళ్లను గుర్తించటం సులభతరం అవుతుందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు.ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యకలాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికిడ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు, పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం, కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ

### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు





సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్-అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

## అసలైన పండగలా మా సినిమా

### అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి



'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.
----------------




## అల్లు అర్జున్ - లోకేశ్ కాంబో ఖరారు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ సంచలన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఓ భారీ చిత్రం అధికారికంగా ఖరారైంది. ఎప్పటినుంచో ఊహాగానాల రూపంలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నట్లు బుధవారం భోగి పండుగ సందర్భంగా ప్రకటించారు. చాూూ23 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ స్పెషల్ వీడియో ద్వారా ఈ ప్రకటన విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచంద్రన్ స్వరాలు సమకూర్చనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. 2026 ద్వితీయార్థంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. కథ ఇప్పటికే ఖరారైందని, స్క్రిప్ట్ పనులు మొదలయ్యాయని తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, తమిళ దర్శకుడు అట్లీతో ఓ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. చాూూ22ఇూ6 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్ కథనాయికలు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయ్యాక బన్నీ కొంత విరామం తీసుకుని లోకేశ్ కనగరాజ్ సినిమా సెట్స్‌లో అడుగుపెడతారు. గతంలో లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్ వచ్చి అల్లు అర్జున్‌కు కథ వినిపించడంతో ఈ కాంబినేషన్‌పై అంచనాలు మొదలయ్యాయి. అయితే లోకేశ్ తన సినిమాటిక్ యూనివర్స్ (రాజఖ)లో భాగంగా 'ఖైదీ 2' చేస్తారని ప్రచారం జరిగింది. తాజా ప్రకటనతో ఆ ప్రాజెక్ట్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లేనని భావిస్తున్నారు. పుష్ప సిరీస్‌ను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని కూడా భారీ స్థాయిలో నిర్మించేందుకు సిద్ధమవుతోంది.

## ఇకపై అలాంటి కారెక్టర్‌లు చేయను

### : నటి మీనాక్షి చౌదరి



ఇకపై భార్య, తల్లి వంటి పాత్రలు చేయనని నటి మీనాక్షి చౌదరి స్పష్టం చేశారు. కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి పాత్రలు చేస్తే వాటికే పరిమితమయ్యే ప్రమాదం ఉందని స్నేహితులు హెచ్చరించారని ఆమె వెల్లడించారు. ఈ అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "ఇచట వాహనములు నిలుపరాదు" మూవీతో ఇండస్ట్రీకి పరిచయమైన మీనాక్షి చౌదరి అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న 'అనగనగా ఒక రాజు' మూవీలో ఆమె కీలక పాత్రలో కనిపిస్తోంది. మారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం అందించిన ఈ మూవీ ఈ రోజు థియేటర్లలో విడుదలైంది.
ఈ సందర్భంగా ఓ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'లక్కీ భాస్కర్ణ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు భార్యగా నటించినందుకు మంచి ప్రశంసలు దక్కాయన్నారు. అయితే కెరీర్ ప్రారంభంలోనే భార్య, తల్లి పాత్రలు చేయడం భవిష్యత్తులో ఇమేజ్‌ను పరిమితం చేస్తుందని కొందరు స్నేహితులు హెచ్చరించారని, అలాంటి పాత్రలు చేస్తే అమ్మ, అక్క క్యారెక్టర్లకే అవకాశాలు వస్తాయని వారు చెప్పారని తెలిపింది. అయితే, లక్కీ భాస్కర్ మూవీ కథ నచ్చడంతో తల్లి పాత్రకు ఒప్పుకున్నానని మీనాక్షి తెలిపారు. అయితే, ఇకపై అలాంటి పాత్రలు వస్తే చేయలేనని చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు.

## తన కొడుకుపై తన ఒత్తిడి ఉండదన్న మాస్ మహారాజా



మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రవితేజ హుషారైన నటన ప్రేక్షకులను అలరిస్తోంది. కథనాయికలు డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు. ఓవరాల్ గా ఈ చిత్రం ప్రేక్షకులను అకట్టుకుంటోంది. మరోవైపు, ఓ ఇంటర్వ్యూలో రవితేజ తన కుమారుడు మహాధన్ కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ తన కొడుకుపై ఒత్తిడి తీసుకురాలేదని ఆయన చెప్పారు. "ఇది చేయి, అది చేయి" అని తాను ఎప్పుడూ చెప్పలేదని... వాడి భవిష్యత్తు పూర్తిగా వాడి ఇష్టమని తెలిపారు. పిల్లలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని, వారు తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని అన్నారు. ప్రస్తుతం తన కొడుకు, దర్శకుడు త్రివిక్రమ్ కొడుకు ఇద్దరూ టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా వద్ద దర్శకత్వ శాఖలో పనిచేస్తున్నారని వెల్లడించారు. వాళ్ల కెరీర్ ను వాళ్లే నిర్మించుకుంటారని చెప్పారు.

## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి: మైలకా అరోరా



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.
'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.